# కేంద్ర ప్రభుత్వపు స్కిల్ ఇండియా కార్యక్రమానికి మద్దతు పలికిన జాగ్వార్ గ్రూపు

విజయవాడ విజయవాడలోని డా. అబ్దుల్ కలాం స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ భాగస్వామ్యంతో అత్యంత ప్రభావిత ప్లంబర్ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తామని భారతదేశంతో పాటు 30కు పైచిలుకు దేశాలలో స్నానాల గదిలోని ఉపకరణాల తయారీలో అగ్రగామిగా కొనసాగుతున్న జాగ్వార్ గ్రూపు ప్రకటించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్కిల్ ఇండియా కార్యక్రమానికి అనుగుణంగా కుదుర్చుకున్న భాగస్వామ్యంలో భాగంగా కార్మికులకు శిక్షణ, నైపుణ్యాభివృద్ధి మరియు సాధికారతను కల్పించేందుకు దృష్టి సారించనున్నారు.

